అది నీరెండ సమయం. డాబా మీద నీడలు పరచుకున్న జాగాలో 'వాలు కుర్చీలో పడుకుని పుస్తకం చదువుతోంది రాధ. ఇంతలో భారతి వచ్చింది.

"రా! భారతీ! చాలా రోజులకు కనిపించేవు" కుర్చీలోంచి లేస్తూ చిన్నగా నవ్వుతూ ఆహ్వానించింది రాధ.

"రాజా చంద్ర కథలు చదువుతున్నావా?" రాధ చేతిలోని పుస్తకాన్ని చూస్తూ అంది భారతి.

# మూసిన కిటికీ

## ఎ.రంగ




"అవును"... అంది రాధ.

"అతని కథలు పైరీసెర్చి చేయాలనుకుంటున్నావా, ఏమిటి? ఎప్పుడూ అతని పుస్తకాలే నీ చేతుల్లో వుంటాయి" భారతి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుంటూ అంది.

"అదికాదు భారతీ, సాంఘిక నియమాలు, కుటుంబ సంప్రదాయాలు అనే చట్రంలో బిగిసిపోయిన ఆడపిల్లల జీవితాలను చైతన్యవంతం చేయటానికి, అతని రచనలు దోహదం చేస్తున్నట్లుగా వుంటాయి. ముఖ్యంగా పెళ్ళి కాని ఆడపిల్లలకు సందేశాత్మకంగా వుంటాయి. శైలి పొందికగా, సరళంగానే వుంటుంది. మళ్ళా ఈ రచనలో చూడు. సరస్వతి తన తెగింపుకు, పోరాటానికి ఫలితంగా జీవితాన్ని ఎంత చక్కగా మలచుకుందో! ఆ ప్రయత్నం ప్రతీ ఆడపిల్లకూ ఉండాలన్నది అతని రచనా ప్రయత్నం. అతని స్త్రీ పాత్రలు అతి చైతన్య వంతమైనవి". రాధ అంతకంటె విమర్శ చేయలేదు అతని రచనల గురించి.

భారతి నవ్వింది జ్ఞానిలా.

"నా విమర్శ బాగాలేనట్లుంది. నవ్వుతున్నావు" భారతి నవ్వు కించిత్ బాధని కలిగిస్తుంటే అంది రాధ.

"అబ్బే! అదేం కాదు. జీవితాలు వేరు, కథలు వేరు. కథల్లోని సమస్యలు రచయిత కలానికి లొంగుతాయి. లొంగి తీరుతాయి కాబట్టే చక్కని ముగింపు వుంటుంది. కాని నిజ జీవితంలో సమస్యలకు మనిషే లొంగిపోతాడు. జయసంగతి చూసేవా? పాత కథను కొత్త మలుపు తిప్పాలనుకుంటూనే జీవితాన్ని ముగించుకుంది. ప్రకృతి జయని సాధించింది. మగవాడి 'అహం' మరోసారి గెల్చింది" అంది కొంచెం బాధగా.

"జయ చచ్చిపోయిందని తెలుసుగాని, ఎప్పుడు చచ్చిపోయిందో, ఎలా చచ్చిపోయిందో తెలియదు. తెలుసుకోవాలనే ఆరాటం వుంది నాలో. ఇప్పుడు నువ్వు చెప్పేవు కాబట్టి నీకు అభ్యంతరం లేకపోతే, నీ నుంచే తెలుసుకోవాలనుకుంటున్నాను. చెప్పగలవా?" కుతూహలంగానే అడిగింది రాధ.

"చెపుతాను" అంది భారతి చుట్టూ చూస్తూ. సంధ్య అంతరిస్తోంది. చుట్టూ చీకట్లు కమ్ముకు వస్తున్నాయి. మధ్య మధ్య చల్లని గాలి తెరలు వచ్చి వారి శరీరాలను తాకుతున్నాయి. జయ స్మృతివల్ల, ఆ అంతరిస్తున్న సంధ్య ఆ చల్లని గాలి తెర, వారి కేదో తెలియని ఆవేదనానుభూతినే కల్గిస్తోంది కాని మరే విధమైన అనుభూతిని కలుగ చేయటంలేదు.

పనిపిల్ల ట్రేలో పెట్టి రెండు కప్పుల కాఫీ పైకి తీసుకువచ్చింది. ఏదో తెలియని విషాదం, మౌనం ఇద్దరి, మధ్యా ఆవరించగా కాఫీలు ముగించేరు.

భారతి నెమ్మదిగా చెప్పటం ప్రారంభించింది.

** * **

అప్పుడు మేమూ, జయావాళ్ళు కుటుంబం కొండ దగ్గర కట్టిన క్వార్టర్సులో వుండేవాళ్ళం. వాళ్ళది రెండవ నెంబరు బ్లాకు, మాది మూడవ నెంబరు బ్లాకు. మేము మా బ్లాకులో చివర యూనిట్‌లో వుండేవాళ్ళం. ఎందుకనో చెప్పలేనుకాని జయ అంటే నాకు చాలా యిష్టంగా వుండేది. నాకు సెలవలు వచ్చినపుడుకాని, తీరిక దొరికినపుడుగాని తరచుగా వాళ్ళింటికి వెడుతూ వుండేదాన్ని.

జయా వాళ్ళ నాన్నగారికి అన్నిరకాల కోతలూ పోనూ చేతికి వచ్చేవి నాలుగు వందల లోపు.

జయా వాళ్ళక్కయ్య పెళ్ళి నిమిత్తం చేసిన అప్పులు. జయ ఇద్దరి తమ్ముళ్ళు చదువుకుంటూ వుండేవారు. జయ మెట్రిక్ అయిన తర్వాత, అటు కాలేజీలోగాని, ఇటు ఇంటిదగ్గర కాని, చదువుకునే పరిస్థితిలేక ఊరికే వుండిపోయింది. అటు చదువులేదు. ఉద్యోగం లేదు. పెళ్ళి, సంసారం లేవు. జయ ఆ యింటిలో తెగని పెద్ద సమస్య. మండుతున్న పెద్ద కుంపటి.

జయా వాళ్ళ నాన్నగారు సాధారణంగా పన్నెండు గంటలకు భోజనానికి వచ్చేవారు. ఆ సమయంలో వాళ్ళిల్లు ఓ యుద్ధ రంగంలా మారేది.

జయ తల్లి చాలా దురుసు మనిషి. దురహంకారంగల మనిషి. ఆవిడ నోటికి ఎంత వస్తే అంత అన్నట్లుగా మాట్లాడేది. ఆవిడకి ఆవేశం ఎక్కువ. ఆలోచన —



తక్కువ. దానికి తోడు బి.పి. ఒకటి. ఆయన ఇంటికి రాగానే కంచంలో అన్నం పెట్టి పెద్ద ఎత్తున ఎగిరిపడేది.

"జయకి ఎవర్నో ఒకర్ని చూడండి. రెండో పెళ్ళి వాడినయినా సరే! మూడవ పెళ్ళివాడినయినా సరే! పిల్లలున్నా ఫరవాలేదు. దాని మెడలో ముడిపడిపోతే చాలు. దాని బాధ, నా బాధ వదిలిపోతుంది. ఇంట్లో వుంచుకుని ఇంట్లోనూ, వీథిలోనూ దీని బాధ పడలేకపోతున్నాను" అంటూ పిడుగులు రాల్చేది.

"ఇంట్లో కూర్చుంటావు కాబట్టి రెండో పెళ్ళి వాడు, మూడోపెళ్ళివాడు నీ కంత తేలిగ్గా చులాగ్గా కనిపిస్తున్నాడు. అలా బైటికి వెళ్ళి ఒకసారి చూడు. రెండోపెళ్ళివాడు మూడో పెళ్ళివాడు ఎంత ఎత్తున కూర్చుని వున్నాడో తెలిసివస్తుంది."

"ఈ మధ్య మా ఆఫీసులోనే ఒక సబంధం చూసేను. అతను ఐదుగురు పిల్లల తండ్రి. ముగ్గురు పోగా ఇద్దరు మిగిలేరు. భార్య ఐదవ కాన్పులో పోయిందిట. నలభై పైనే వున్నాయి. పెళ్ళి చేసుకునే ఉద్దేశంలో వున్నాడని తెలిసింది. ప్రయత్నించేను. రెండువేలు తనకి కావాలిట. చెల్లెళ్ళకు మరో వెయ్యి ఇమ్మన్నాడు. ఇంకా ఏదో కావాలన్నాడు. ఇదీ సంగతి. ఇంకేం చెయ్యమన్నావో చెప్పు. పూర్వకాలంలో రెండో పెళ్ళికి కట్నాల ప్రసక్తి లేదు. ఇప్పుడు రెండో పెళ్ళివాడు కట్నాలు కోరుతున్నాడు.చూడు కాలం ఎంత మారిపోయిందో"

"మా అమ్మాయి బి.ఎ. పాసయింది. అందంగా వుంటుంది. నెలకు నాలుగొందలో, ఐదువందలో సంపాదిస్తోంది. వీణ వాయిస్తుంది. వంటలూ, వార్పులూ చేస్తుంది. కట్నాలూ కానుకలు ఇస్తాము." అంటేనే కాని కనీసం ఏ పెళ్ళికొడుకూ చూపులకయినా రావటానికి ఇష్టపడని రోజులు! మన జయకి పెద్దగా చదువు చెప్పించామా?కట్నాలు వేలమీద గుమ్మరించగలమా? ఏ పెళ్ళికొడుకుని జబర్దస్తీ చేసి తీసుకువచ్చి పెళ్ళి చెయ్యగలం చెప్పు. పోతె ఏదో ఒక ప్రయత్నం చేయాలి కాబట్టి, ఏదో ఒకటి నువు చెప్పినట్లు ప్రయత్నిస్తూనే వున్నాను." అనే వాడాయన.

"అయ్యో! రాత! కన్నపిల్లకి ఏ రెండో పెళ్ళి వాణ్ణయినా చూడండీ, అంటే ఎంత లెక్చరు దంచేరు. ఇలాంటి మొగుణ్ణీ, మగాణ్ణీ, నే నెక్కడా చూడలేదు. ఇ దంతా నా కర్మ. లేకుంటే నాకిలాంటి జీవితం, ఇలాంటి మొగుడూ ఎందుకు సంప్రాప్తం అవుతారు?" పిడుగులు రాలుస్తున్నట్లు ఎగిరిపడేది.

"ఛీఛీ! ఇంటికొస్తేనే పోరు. ఆఫీసులో ఆఫీసర్ పోరు. చెధవ బతుకు! చెధవగోల! ఇంటికి ఆఫీసుకీ మధ్యనున్న దూరమే బాగుందనిపిస్తోంది." ఆయన మహా చిరాకు పడిపోయేవాడు.

"అవునవును. మీకేం మగమహారాజులు. కాబట్టి వీథయినా బాగుంటుంది. నాకదీ లేదు. మొన్న ఆస్పత్రికి వెళితే, 'మీ పిల్లకి ఈ ఏడాదయినా పెళ్ళి చేయరా?' అంటూ పున్నమ్మగారు అడిగింది. శంకరమఠం వెళితే అక్కడ సావిత్రమ్మా అలాగే అడిగింది. 'ఎన్నాళ్ళుంచుకున్నా ఆడపిల్లకి పెళ్ళి చెయ్యకతప్పదు. ఎవణ్నో ఒకణ్ణి చూసి ముడెట్టెం చెయ్యండి' అంటూ. ఇక పక్కింటి బామ్మగారేమో 'వయస్సూ, వేడి తగ్గపోయేక ఆడపిల్లకి పెళ్ళేమిటమ్మా!' అంటూ నిత్యం సతాయిస్తూనే వుంది. అందుచేత నాకు వీథీ బాగుండటంలేదు. ఆడపిల్లలు పుట్టటమే నా పాపం అయిపోయింది" అంటూ రాగాలు తీస్తూ, రంకెలు వేసేది.

ఇలా ఇంట్లో నిత్యనరకాన్ని సృష్టిస్తున్న తన పెళ్ళి సమస్య గురించి, ఇరుగు పొరుగువారికి ఆకర్షణీయంగా తయారయి, అల్లరి పాలవుతున్న తమ కుటుంబాన్ని గురించి జయ నిత్యం మానసికమైన అశాంతికి గురయి, వ్యథతో కృంగిపోతూ వుండేది. కాలం గడచిపోతూ వుంటే, వయస్సు జరిగిపోతోంది. యవ్వనం తిరిగిరాదు. కనుచూపు మేరలో బతుకు భద్రత కనిపించటంలేదు. ఒక పక్క తన నిస్సహాయ స్థితి వల్ల తనకే అసహ్యం,. కోపం. మరో పక్క తన పెళ్ళి గురించి రోజూ 12 గంటలవేళ, ఇంటి వాతావరణాన్ని, యుద్ధరంగంగా మార్చి, నరకాన్ని సృష్టించి, ఇరుగు పొరుగువారికి ఆకర్షణగా మారుస్తున్న తల్లితండ్రులగోల, జయని శాంతి సుఖాలకు దూరం చేసింది ఆ యిల్లు. ఆ పరిస్థితిలోంచి,నరకంలాంటి ఆ ఇంటి నుంచి ఎక్కడికో పారిపోవాలనుకునేది. ఏదో ఒకటి చేయాలనుకునేది. కాని ఈ వ్యవస్థలో ఆడపిల్లకు అటువంటి స్వేచ్ఛలేదు. ఎవరి పంచనో ఒకరి పంచన పడి వుండవలసిందే. ఒక వేళ తెగించినా రక్షణలేదు. కాబట్టి ఈ వ్యవస్థలో ఎవరి ఆశ్రయంలోనో ఒకరి ఆశ్రయంలో పడివుండవలసిందే!

పరిస్థితి ఇలా వుండగా ఒక నయవంచకుని, ఒక ముసుగు మనిషిని నమ్మి అతనికి చేరువయింది జయ.

ఒకరోజు సాయంత్రం వేళ నేను జయా వాళ్ళింటికి వెళ్ళేను. నేను వెళ్ళేసరికి జయ రెండవ గదిలో కిటికీ దగ్గర అంటే వెనకవైపు బ్లాకులు కనిపించే కిటికీ దగ్గర కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటోంది.

"అదేమిటి జయా, ఇక్కడ కూర్చున్నావ్? ఈ సమయంలో ఈ కూర్చోవటం ముందు వరండాలో కూర్చుంటే ఈ ప్రపంచపు కుళ్ళుకి దూరంగా వున్న ఎత్తైన నీలికొండల వరుసలు, వాటి దిగువన పచ్చని కోటలు నిండిన మనోహర ప్రకృతి కళ్ళకు విందు చేస్తుంది కదా! సృష్టికర్త మానవులకు ఇంత ఆహ్లాదాన్ని ప్రకృతి పరంగా ఇచ్చేడు. దాన్ని అనుభవించి,-ఆనందించటంకంటె మనిషికి కావలసిందేముంటుంది? ఈ క్వార్టర్సు ధర్మమా అని మనకా అవకాశం వచ్చింది" అన్నాను

"అవన్నీ మనసు బాగున్నవారికీ, జీవితం బాగున్నవారికీనూ భారతీ! కాని నా లాంటి వారికి కాదు. ఈ దేశంలో ఆడపిల్లకి పెళ్ళికావటం అనేది చాలా కష్టమైన విషయం. పెళ్ళే ఆడపిల్ల కీదేశంలో జీవితం కాబట్టి, ఆ జీవితంకోసం, ఆ 'అవసరం' కోసం ఏదైనా అవకాశం వస్తే దానిని వినియోగించుకుందుకు సిద్ధపడాలి. అది జీవితావసరం కాబట్టి. రాజాచంద్ర కథల్లో మాదిరి, ఇవేళ, రేపటి మనిషిని నమ్మాలి. ఏమంటావ్? చిన్నగా నవ్వుతూ అంది జయ.

"అటువంటి అవకాశాలు ఇక్కడ ఏమైనా వున్నాయేమిటి కొంపదీసి?" అన్నాను నేనూ నవ్వుతూ. దానికి జయ మౌనం వహించింది. నా పొరపాటుని, తొందరపాటుని గ్రహించుకున్నాను. జయ మౌనంతో, తర్వాత జయ కూర్చున్న కిటికీకి ఎడంవైపుగా వున్న బ్లాకుని, కుడి వైపుగా వున్న బ్లాకుని పరిశీలనా దృష్టితో చూసేను. కొన్ని యూనిట్లకు కిటికీ తలుపులు మూసి వున్నాయి. కొన్నింటికి కర్టెన్సు వున్నాయి. కొన్ని కిటికీలు మామూలుగా తెరచే వున్నాయి.

"ఈ యూనిట్లలోఎవరెవరుంటున్నారు జయా?" అన్నాను కొంచెం కుతూహలంగా.

"ఈ ఎడంవైపు బ్లాకు క్రింద యూనిట్‌లో మహా రాష్ట్రుల ఫామిలీ వుంది. ఆవిడ తలుపులు ఎప్పుడూ బిగించుకునే వుంటుంది. ఆపై యూనిట్‌లో కిటికీలు తీసివున్నాయే, అందులో ఒక టెలిఫోను ఆఫీ

మకు చెందిన ఇన్‌స్పెక్టరు వున్నాడు. అది అతనికి ఎలాట్‌మెంట్ కాలేదు. అతని ఫ్రెండుకి ఎలాట్‌మెంటు అయితే ఇతనికి ఇచ్చేడు. ఇతనికి ఫేమిలీ లేదు. పెళ్ళే కాలేదు. మంచివాడు. అతని మనసుకు తెరలు లేవు. అందుచేత అతని కిటికీలకు తెరలుండవు. అతని గదిలోకి కిటికీల ద్వారా వచ్చేగాలికి, వెలుతురుకి ఎంత విలువనిస్తాడో, మనుషులకూ అంతే విలువనిస్తాడు. అతని చూపులు స్నేహంగా వుంటాయి. పలకరింపుగా వుంటాయి, ఆప్యాయంగా వుంటాయి. దగ్గరగా వుంటాయి. ఆత్మీయంగా అనిపిస్తాయి, అనుభూతి నిస్తాయి. ఇలా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే ఈ కుడివైపు బ్లాకు సైయూనిట్‌లో వుంటున్నవాడు ఒక సిగ్నల్సు డిపార్టుమెంటుకు చెందిన ఇన్‌స్పెక్టరు. అతనికీ పెళ్ళికాలేదు. కాని తాను మగవాడిననే 'అహం' కల వాడు. అతని మనసు చుట్టూ తెరలు దింపుకున్నాడు. అలాగే అతని కిటికీలకు తెరలు దింపుకున్నాడు."

"ఒకరోజున నేనీ కిటికీ దగ్గర నిలబడ్డాను. అతనా కిటికీ దగ్గర నిలబడ్డాడు. నేనూ అతనికేసి ధైర్యంగా చూసేను. మరి ఏమనుకున్నాడో, ఏమో తాను పొరపాటున కూడ కనిపించని విధంగా ఆ సాయంత్రానికే పెద్ద పెద్ద తెరలు తెచ్చి కట్టుకున్నాడు. మగవాడి పవిత్రతను పాడుచేసి, అతనిని వలలో వేసుకుని, అతని సర్వస్వం దోచుకుని కొల్లగొట్టేది ఆడదేనని అతని నమ్మకం. నేను మనసులోనే నవ్వుకున్నాను. అతనిని చూసికాదు. అతనిలోని 'అహం'నికి, స్త్రీపట్ల అతనికి గల చులకన భావానికి."

"చూడు భారతీ! మనిషికి మధ్య దూరాన్ని పెంచేది మనిషే! మనిషికి మనిషికి మధ్యనున్న దూరాన్ని దూరంచేసి మనిషిని చేరువ చేసుకునేది మనిషే" అంది జయ అదోలా!

"ఇంతకూ ఏదైనా అవకాశం వస్తే వినియోగించుకునే పరిస్థితిలో వున్నావన్నమాట" అన్నాను అర్థవంతంగా.

"నేనే కాదు. నాలాంటి పరిస్థితిలో వున్న ఏ ఆడపిల్ల అయినా సరే, అంతే చేస్తారేమో! ఇవేళ, రేపటి మనిషిని నమ్మక తప్పదేమో, అంతకు మించి దారి లేదు" అంది జయ నిస్పృహగా.

ఇంతలో జయా వాళ్ళమ్మగారు పిలవటంతో జయ లోపలకు వెళ్ళింది. నేనూ లేచి జయతో చెప్పి ఇంటికి వచ్చేసాను.

తర్వాత ఒకసారి నేను జయా వాళ్ళింటికి వెళ్ళేను. కాని జయ లేదు. కుట్టు నేర్చుకుందుకు దిగువ క్వార్టర్సులో వున్న సావిత్రమ్మ ఇంటికి వెళ్ళిందని చెప్పింది వాళ్ళమ్మ.

మర్నాడు మళ్ళీ వెళ్ళేను. జయ వుంది. "నిన్న ఎక్కడకు వెళ్ళేవు?" అన్నాను మామూలుగా.

"కృష్ణభాస్కర్‌ని కలిసేను" అంది మామూలుగా.

"ఎవరా కృష్ణభాస్కర్?" అన్నాను.

"కిటికీలకే కాకుండా మనసుకి కూడా తెరలు లేవని చెప్పానే అతనే కృష్ణభాస్కర్. ముందుగా వేసుకున్న ప్లాను ప్రకారం కలుసుకున్నాం" అంది. జయ డొంక తిరుగుడు లేకుండా.

ఒక్కసారి వినకూడనిదేదో విన్నట్టుగా అయిపోయింది నా మనసు. జయ హద్దులు దాటుతుందేమో అనుకున్నాను. కాసేపు మా మధ్య నిశబ్దం తర్వాత-

"నువు వేసే ప్రతీ అడుగు ముందూ కొంచెం ఆలోచించి వేయటం మంచిదేమో!" అన్నాను ఉండలేక.

"నాకాపాటి వివేకం వుంది. నా హద్దులు నాకు తెలుసు" అంది జయ.

'మళ్ళా మా మధ్య నిశబ్దం కొంతసేపు.

"అడగకూడదేమో కాని అడుగుతున్నా, ఏ టాపిక్ వచ్చింది మీ మధ్య" నేను కొంచెం కుతూహలం ప్రదర్శించేను.

"బాధ్యతలున్న మనుషుల మధ్య వచ్చే మాటలే. అంటే లవ్వుకి, రొమాన్సుకి ఇంచుమించు ప్రాధాన్యత లేదని చెప్పాలి. అతనికి కొన్ని బాధ్యతలున్నాయి. ఇద్దరు చెల్లెళ్ళు. పెద్ద చెల్లెలుకి ముందు పెళ్ళికావాలిట. రెండవ చెల్లెలు చదువుతోంది. ఇద్దరి తమ్ముళ్ళ చదువులు అయిపోవచ్చాయట" అంది జయ.

అతని బాధ్యతలు అతను చెప్పేసేడు. అతని అభిప్రాయమూ చెప్పేడు. చెల్లెలి పెళ్ళి తర్వాతనే అతని పెళ్ళి అని.పోతే జయ సంగతి ఆలోచించాలి. జయలో వివేకం వుంది.అంతర్లీనంగా ఆవేశమూ వుంది.తానుగా ఏ పొరపాటూ చెయ్యదు. అందుకు అవకాశం ఇవ్వదు. నిరీక్షణ మాత్రం చేస్తుంది నమ్మక విశ్వాసాలతో.

జయకేసి చూసేను. జయలో ఏదో తెలియని ప్రతిభ వుంది. మేధాశక్తి వుంది. ఆ యింటిలో, ఆ పరిస్థితుల మధ్య అణిగిపోతోంది ఆమె తెలివి. ఆమె చదివిన చదువుకు ఉద్యోగం రాదు. చుట్టూ బోళ్ళు సర్టిఫికెట్లు కావాలి. ఆ సర్టిఫికెట్లు, ఆ సర్టిఫికెట్లతో ఉద్యోగం సంపాదించటానికి చాలా డబ్బు కావాలి. ఆ డబ్బు ఆ యింట్లో లేదు.

చూపులకు జయ బాగానే వుంటుంది. పొందికగా, నెమ్మదిగా కనిపిస్తుంది. పెద్ద కళ్ళు, చిన్న పెదవులు, పాల తెలుపు కాకపోయినా తెలుపులోనే జమ. పోతే జయ నిరీక్షణ, అతని పట్ల నమ్మక విశ్వాసాలు మంచిఫలితాన్ని ఇవ్వాలి.

"జయా! నీ వరకూ అతని ఆసక్తి ఏమిటో? పెళ్ళి, సంసారం పట్ల అతని అభిప్రాయాలూ, అంటే ఎటువంటి అమ్మాయిని లైక్ చేస్తాడో తెలుసుకున్నావా? చెప్పటానికి అభ్యంతరం ఏమైనా వుందా?" అని అడిగేను.

"అభ్యంతరం లేదు. ఎక్కువ వేషాలకు పోని అంటే సాధారణంగా వుండే అమ్మాయిలను లైక్ చేస్తాడు. అటువంటి అమ్మాయిలను పెళ్ళి చేసుకున్న ఏ మగ వాడూ జీవితంలో మోసపోడని అతని నమ్మకం. అటువంటి అమ్మాయితో జీవితం పంచుకున్నవారికి, జీవితంలో సుఖశాంతులందక్కుతాయని అతని విశ్వాసం. ముఖ్యంగా తానుగా అసహ్యించుకునే విషయాలలో ఆడపిల్ల తెచ్చే కట్నకానుకలను, డబ్బుని" అంది జయ.

జయ దగ్గర అతనలా అన్నాడంటే, నమ్మక ద్రోహంలో అదొక 'టెక్నిక్' ఏమో! అనుకున్నాను. జయకు అనుగుణంగా ఆ 'టెక్నిక్' ఉపయోగించేడేమో! అనుకున్నాను. కాని అతని మాటలు తరచి చూస్తే, అందులో నిజముందనిపించింది. అతనుకూడా బాధ్యతలుగల మనిషేగా!

"అతనెలా వుంటాడు జయా?" అన్నాను హఠాత్తుగా.

"తెల్లగా పొడుగ్గా వుంటాడు. ఆరోగ్యంగా బలంగా వుంటాడు. సిగ్నల్సు ఇన్‌స్పెక్టరు కంటె ఇతనే బాగుంటాడు" అంది జయ.

ఇంకనేం. అతను కోరుకుంటే, జయకంటె హోదా గల అమ్మాయే వస్తుంది అతనికి. కాబట్టి జయ విషయంలో అతను కొంచెం వ్యక్తిత్వంగల మనిషేనేమో ననిపించింది. కాలమాన పరిస్థితులు మారుతున్నాయి. జయకు అతను అవకాశం ఇస్తాడేమోననిపించింది నాకు కూడా.

"మా విషయం ఎవరికీ తెలియకూడదు భారతీ!" అంది జయ.

"అలాగే! నాకు తెలియదా? ఆ మాత్రం!" అన్నాను.

వీళ్ళిద్దరూ కిటికీల ద్వారా, నిశబ్దంగా, మౌనంగా వుంటూనే చాలా దూరం వచ్చేరనే విషయం అర్థం

## ధాన్య సంక్రాంతి

కట్టివేసిన వరిచేను కలయదిరిగి
పరిగనేరెడి చిన్నారి పల్లెపడుచు,
వెలుగు కరముల నామె చెక్కిళులు పుణికి
పరవశించుచునదె యుదయభాస్కరుండు.

మగని మంచమ్ము వీడగా మనసు రాక
అత్త నోటికి నిలుచు ధైర్యంబు లేక
క్రొత్త కోడలు నడురేయి కోళ్ళ గంప
నెత్తిపుంజును కడుదూర మేగ్రదోలె.

కోడి కూతయె శ్రుతి కాగ; కోమలంపు
గొంతు పల్లెపట్టుల మేలుకొలుపు కాగ
"హరిలో రంగా" యటంచు గృహోళిడాయు
నెయ్యమొలుకంగ సాతాని జియ్యరయ్య.

ఆంధ్ర శౌర్యంబు భూమీ నభోంతరముల
కేకతను గూర్చినట్టి మహేతిహాస
కథలు వినిపించు కత్తుల ఘట్టనముల
కోడి పుంజుల పోరు, తెల్గులకు తీరు.

తరిని జడిలేదకాలాన కురిసె వాన
పంటలెల్లను పాడయ్యె; బ్రదుకు భార
మయ్యెనని కుందు పేద రైతయ్యలకును
కనికరము జూపవచ్చె సంక్రాంతి కాంతి

—మొవ్వ వృషాద్రిపతి

అయిపోయింది.

"ఏది ఏమైనా నీ హద్దులో నువు వుంటూ వుండటం మర్చిపోకు" అన్నాను కొంచెం హెచ్చరిస్తున్నట్లుగా.

"ప్రతీ విషయాన్ని మేము యధార్థంగా, సూటిగానే మాట్లాడుకుంటూ వుంటాము. ఇంత సూటిగా, యదార్థంగా మాట్లాడుకునే వారి మధ్య మోసం చోటు చేసుకుంటుందని అనుకోను. నిజాన్ని కోరేవాడు, నిజాన్ని భరించగలిగేవాడు జీవితంలో తానుగా మోసపోడు. ఎవరినీ మోసం చేయలేడు. ఇవి కృష్ణభాస్కర్‌లోని నమ్మక విశ్వాసాలు. నా దగ్గర చెప్పినవి కూడ. దీనినిబట్టి ఆలోచిస్తే మా యిద్దరికి పెళ్ళి జరిగే అవకాశం వుండవచ్చు. ఒకవేళ అనుకోని అవాంతరాలు వచ్చినా స్నేహితులుగా విడిపోతాం. అంతేకాని మోసపోను" అంది దృఢంగా జయ.

జయలో ఆ మాత్రం బింకం దృఢత్వం, వివేకం వున్నందుకు సంతోషించాను. చీకటి అవుతుంటే ఇంటికి వచ్చేను.

ఆ తర్వాత జయా వాళ్ళింటికి ఎప్పుడు వెళ్ళినా జయ నాకు దొరికేది కాదు.

వాళ్ళమ్మగారు పూసలు కుట్టుకోడానికో, ప్లాస్టిక్ బాగ్ అల్లిక నేర్చుకుందుకో వెళ్ళిందని చెప్పేవారు. కాని అసలునిజం నాకుతెలుసు జయ ఎక్కడకు వెళుతోందో!

జయ మళ్ళా కలసినపుడు మాత్రం తనూ కృష్ణభాస్కర్ ఎక్కడకు వెళుతున్నా, ఎక్కడెక్కడ తిరుగుతున్నా తను మాత్రం జాగ్రత్తగా వుంటున్నానని చెప్పేది. అతనికి తనను పెళ్ళి చేసుకోవాలన్న కోరిక బలపడుతున్నట్లు చెప్పేది. జయలో అతని పట్ల నమ్మక విశ్వాసాలు ఏర్పడుతున్నాయి.




ఇలా వుండగా ఒకసారి మా అక్కకు ఆపరేషన్ అంటే ఊరికి వెళ్ళాను. అనుకోకుండా అక్కడ దాదాపు రెండు నెలలు వుండిపోయాను. ఆ తర్వాత క్వార్టర్సుకు వచ్చేను.

అలా వచ్చినపుడు ఒకసారి జయని కలుద్దామని వెళ్ళేను. జయ ఎందుకో అదోలా వుంది.

"ఏమిటి సంగతి ఒంట్లో బాగోలేదా? ఎందుకలా వున్నావ్" కొంచెం ఆత్రుతగా అడిగేను.

దానికి జయ నన్ను వాటేసుకుని "భారతీ! జీవితంలో నేనూ తప్పటడుగు వేసేను. నేనూ ఘోరంగా మోసపోయాను" అంటూ పెద్ద ఎత్తున ఏడిచేసింది. నాకేమీ తోచలేదు. కాసేపు స్తబ్దుగా వుండిపోయేను.

"జరిగింది ఏదైనా అది జరగలేదనుకుంటే, దానికింత విచారించవలసిన పని ఏమీలేదు జయా! ముందు ధైర్యం తెచ్చుకో! జరగరానిదే జరిగినా అది జరగలేదనుకో! అప్పుడే నీలో నమ్మక విశ్వాసాలు ఏర్పడేందుకు అవకాశం వస్తుంది" అన్నాను జయ మనసుకి ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతో

కళ్ళు తుడుచుకుంటూ జయ తర్వాత కుర్చీలో కూర్చుంది.


"జరిగింది చెప్పు" అన్నాను నేను కుర్చీలో కూర్చుంటూ.

"నేను కృష్ణభాస్కర్ తరుచూ కలుసుకుంటూ వుండటం నీకు తెలుసు కదా! అలాగే అలవాటుగా ఒకసారి ఇద్దరం కలిసి బీచికి వెళ్ళేము. బీచిలో చాలాసేపు కబుర్లు చెప్పుకున్నాం. బాగా చీకటి పడింది. ఇంటికి బయలు దేరాము. దారిలో అతను 'కాఫీ తాగుదాం' అంటూ హోటలుకి తీసుకువెళ్ళేడు. హోటలులో కాఫీ

మీకు పంటి నొప్పి రావడం, అప్పుడు మీ బామ్మ లవంగ నూనె వాడి నయం చేయడం గుర్తుందా?
ఈనాడు కూడా మీ దంత వైద్యులు వాడేది దాన్నే!
ఇదిగో
కొత్త ప్రామిస్
అనాదిగా వాడబడుతున్న లవంగనూనెతో కూడిన సాటిలేని టూత్ పేస్ట్





బల్సారా ఉత్పాదన




లవంగనూనెతో కూడిన కొత్త ప్రామిస్ ఏం చేస్తుందో చూడండి:

1. దంతక్షయం నుండి రక్షణకు తోడ్పడుతుంది.



2. నోటిని తాజాగా రూపొందించి శ్వాసలో దుర్వాసనను అరికడుతుంది.

ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళు, తాజా శ్వాస— అదే మరి ప్రామిస్ వాగ్దానం.

CHAITRA-B BLS 369 TEL R

టిఫిన్ తీసుకున్నాం. తర్వాత అతను "నీతో కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడాలి జయా" అన్నాడు. అతనంత ముఖ్యంగా మాట్లాడే విషయమేమై ఉంటుందని నేను సందేహిస్తుండగానే అతను నన్ను చేయి పట్టుకుని పైకి తీసుకువెళ్ళేడు. పైకి వెళ్ళిన తర్వాత ఓ గదిలోకి వెళ్ళిన తర్వాత అతను తలుపు బంధించేడు. అన్ని హంగులూ వున్న గది అది. అక్కడ మంచం మీద తన పక్కన కూర్చోపెట్టి చాలా విషయాలు చాలాసేపు మాట్లాడేడు అతను. "చాలా పొద్దు పోయింది. ఇక వెళదాము" అంటూ నేనే ముందుగా లేచాను. కాని అతను లేవలేదు. వెళ్ళబోతున్న నా చేయి పట్టి బలంగా ముందుకు లాగేడు. ఇంతవరకూ ఎంత చనువున్నా నన్ను ముట్టుకునేంత చనువు లేదు. అటువంటి చనువెప్పుడూ అతను తీసుకోలేదు కూడా. ఆరోజు అటువంటి చనువు తీసుకుంటున్నాడంటే నాలో ఎందుకో భయం పుట్టింది. హద్దు మీరుతాడేమోనన్న అనుమానం కూడా వచ్చింది. నేను వద్దని వారిస్తూ విదిలించుకుంటూ లేవబోయాను. కాని అతని బలం ముందు, నా బలం ఎంత? ఎంత పెనుగులాడినా, ప్రతిఘటించినా ప్రయోజనం లేకపోయింది. అతని బలం ముందు నా బలం ఓడిపోయింది. అతను నన్ను వశం చేసుకుని అనుభవించేడు. అది అతను ముందుగా వేసుకున్న ప్లాను.

జరిగిందేమిటో తెలుసుకున్న తర్వాత ఏడిచేసాను. కృష్ణభాస్కర్ ఓదార్చాడు. బుజ్జగించేడు. ధైర్యం చెప్పేడు. ఆఖరికి వాగ్దానం చేసేడు నన్నన్యాయం చేయనని. ఎలాగో ఇంటికి చేరేను. ఆ తర్వాత మేము కలిసినపుడల్లా అతనలా ధైర్యం చెపుతూ, అన్యాయం చేయనని చెపుతూనే వుండేవాడు. అతని అవసరం, కోరికలు తీరేయి.

ఒకసారి మా పెళ్ళి సంగతి తేల్చుకుందామని వెళ్ళేను. ఆరోజున తన పెద్ద చెల్లెలికి పెళ్ళి కుదిరిపోయిందని ముహూర్తం దగ్గరకు వచ్చిందని, ఆ పెళ్ళి జరిగిన వెంటనే తన పెళ్ళికి ముహూర్తం పెట్టించుకు వస్తానని, అప్పుడే చిన్న చెల్లిని, ఇద్దరు తమ్ముళ్ళను, తల్లిని తీసుకు వచ్చేస్తానని, పెద్ద ఇల్లు తీసుకుంటానని చెప్పేడు. చెల్లెలి పెళ్ళి నిమిత్తం సెలవు పెట్టి వెళుతున్నానని ధైర్యంగా వుండమని మరీ మరీ చెప్పి వెళ్ళిపోయేడు. ఆ తర్వాత అతని గది కిటికీ తలుపులు మూసుకున్నాయి. అవి తెరిచి తెరుచుకుంటాయని ఎంతో నమ్మక విశ్వాసాలతో, ఆశతో ఎదురు చూసేను. కాని అవి శాశ్వతంగా మూసుకు పోయేయని, మరి తెరుచుకోబడవని, అతను ట్రాన్స్‌ఫర్ చేయించుకు వెళ్ళిపోయేడని తెలిసింది. అతని రూపం నాలో జీవం పోసుకుంటోంది భారతీ!" అంటూ ఘొల్లున ఏడిచింది.

నా గుండె బరువెక్కింది. అతనెంత 'టెక్నిక్' ఉపయోగించి మోసం చేసేడు పాపం ఇలాంటి జయని. పురుషుడి అవసరం, అహంకారం మరోసారి గెలిచింది, మరోసారి రుజువయింది నిట్టూర్చేను.

"జరిగింది ఏదైనా అది జరగలేదనుకుంటేనే నీకు భవిష్యత్ గోచరిస్తుంది జయా! ఏ అఘాయిత్యం చేయబోకు. అది పిరికివాళ్ళ లక్షణం. నీలాంటి వివేకుల లక్షణం కాదు. నేనిప్పుడు ఏం చెప్పినా, చెప్పినంత సులువుగా నీ సమస్యకు పరిష్కారం దొరకదనే అనుకుంటావు చాలా వేడిలోనూ, బాధలోనూ వున్నావు కాబట్టి. కాని కాలంపట్టినా, నమ్మకతో ప్రయత్నిస్తే ఏదో ఒక ఆధారం దొరక్కపోదు. ముందు నీ కాళ్ళ మీద నువు నిలబడటానికి ప్రయత్నించు."

"డాక్టరు రావుగారు తన హాస్పిటల్‌లో పేషంట్ల పేర్లు రాయటానికి ఒక కేండిడేటు కావాలంటున్నారు. అది మా నాన్నగారి ద్వారా నీకు ప్రయత్నిస్తాను. లేదా సుమిత్రాదేవి పిల్లల స్కూలు ఒకటి కొత్తగా ఓపెన్ చేయాలనుకుంటున్నారు. అందులో చిన్న పిల్లలకు పాఠాలు చెప్పటానికి ఓ టీచరు కావాలంటున్నారు. ఇలా ముందు నీ కాళ్ళమీద నువు నిలబడటానికి ప్రయత్నించు. అపుడే నీకు భవిష్యత్ పట్ల నమ్మకవిశ్వాసం ఏర్పడతాయి. ధైర్యంగా నిలబడు. ఈ పరిస్థితిలో నీకు నువ్వు ముందు హెల్ప్ చేసుకోవాలి".

నాకు తోచిన విధంగా ఓదార్చేను. ఆ రాత్రి చాలా సేపు జయ దగ్గరే గడిపాను. ఆఖరికి వాగ్దానం తీసుకుని మరీ వచ్చాను.

ఆ తర్వాత నాకు పదిరోజులు ఒళ్ళు తెలియని జ్వరం వచ్చి లేవలేకపోయేను. ఈ లోపున జయ ఎవ్వరికీ తెలియకుండా హాస్పిటల్‌లో జాయిన్ అయిందిట. ఎబార్షన్ చేయించుకుందిట. మూడు రోజులు మృత్యువుతో పోరాడి ఆఖరికి చచ్చిపోయిందిట. అలా విన్నాను. భారతి చెప్పటం ముగించి నిట్టూర్చింది.

భారతీ, రాధల మధ్య కాసేపు నిశబ్దం బరువుగా సాగింది.

"తెగించిన జయలకు ముందుగొయ్యి, తెగించని జయలకు వెనుక నుయ్యి. ఈ కన్నీటి కథకు మార్పు ఎప్పుడో! ఈ కన్నీటి చరిత్ర ఇంకా ఎన్నాళ్ళిలా సాగుతుందో! అర్థం కావటంలేదు" అంది రాధ బరువుగా.


"అవును రాధా! కాలం మార్పు చెందినా ఈ కథ ఇలా సాగుతోంది అంటే మారనిది మనిషే నన్న మాట కదా! మగవాడి అహంకారపు అవసరం మీద ఆధారపడి జీవించే దుస్థితి స్త్రీ జీవితంలోంచి పూర్తిగా పోవాలి. అంటే మగవాడి అహంకారం మీద తిరుగుబాటు చేయగలిగే చైతన్యం, మార్పు స్త్రీ జీవితంలో రావాలి. అప్పుడే స్త్రీ అంటే లోకువ, చులకన తగ్గి కొంచెం గౌరవం ఏర్పడుతుంది.

ఒక మగవాడు జాత్యహంకారంతో ఆడది అన్ని విధాలా తన అవసరం మీద ఆధారపడి వుందని, తన చూపులు కలిపినంత మాత్రాన, తన పవిత్రత, సర్వం కొల్లగొట్టబడుతుందని, ఆమెను లోకువ చేసి, చులకన చేసి, తనను తాను భద్రం చేసుకుంటున్నాడు. ఆ కోవకు చెందినవాడు సిగ్నల్సు ఇన్‌స్పెక్టరు.

మరొక మగవాడు ఈ సమాజంలో తాను ఏం చేసినా చెల్లుతుందని, వలలు వేసి, ఉచ్చులు బిగించి, స్త్రీని దోపిడీ చేసి, దోచుకుని, నాశనం చేసి, తన దారి తాను చూసుకుంటున్నాడు. ఆ రకం వాడు కృష్ణ భాస్కర్.

అందువల్ల స్త్రీ నైతికంగా కూడా అంటే 'సెక్సువల్'గా తన పట్ల తను బాధ్యత వహించాలి దిగజారిపోకుండా. లేకపోతే ప్రకృతి కూడా స్త్రీనే సాధిస్తుంది కాబట్టి. ఇంకా స్త్రీ ఏ విధంగా నైతిక పతనం చెందినా, సాటి స్త్రీ ఆమెపట్ల సానుభూతి, సహకారం చూపించే రోజూ రావాలి! ఆ రోజే స్త్రీ సాధించిన ప్రగతికి అర్థం వస్తుంది.

ఇక మగవాడి పరంగా ఆలోచిస్తే, 'ఈ సృష్టికి ఇద్దరం 'సమానమనుకునే రోజు రావాలి. ప్రతీ స్త్రీని, ప్రతీ పురుషుడూ, గౌరవించే రోజు రావాలి. అప్పుడే స్త్రీ జీవితానికి అభయం. అప్పుడే ఈ కన్నీళ్ళ చరిత్ర సమాధి కట్టబడుతుంది. ఆ మహా చైతన్యం కోసం, ఆ మార్పుకోసం ఎదురు చూడటం తప్ప చేసేది లేదు" మబ్బులను తోసుకుంటూ బైటపడుతున్న చంద్రుణ్ణి చూస్తూ అంది భారతి! ●



## సంక్రాంతిశ్రీ

నిశలు దీర్ఘములయ్యెను - నిద్రబాపి
మేను వణకించె చలి - మంచు మించి కురిసె -
పండుగులకెల్ల యెల్లయై పరుగుతోడ
వచ్చె సంక్రాంతి క్రొంగ్రొత్త పంట తెచ్చె.

2

ఎచ్చోట జూచిన రెచ్చె భోగి జ్వాల
క్రొత్త వల్వలు దాల్చి కులికె జనము
తంబురా మీటుచు దాసరి చనుదెంచె
శంఖమొత్తుచు వచ్చె జంగమయ్య -
పరణాయుధంబుల జగడంబు కొనసాగె
క్రొత్త యల్లుడు వచ్చె కోర్కెలెసగ-
గంగెద్దులాటలు క్రందుగా వర్ధిల్లె
భక్తకూటంబుల భజన మీరె-

దినము దినమున కొక వింతతీరు దోప
ఇంటి ముంగిట ముగ్గులు కంటికింపె
సర్వగుణ సేవనీయము సౌఖ్యకరము
వాకొనగనౌనె సంక్రాంతి వైభవంబు!

—శనగన నరసింహస్వామి